GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ

GST IN - 36FDKPS 1308PZX

అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్

- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్

tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter

ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం

దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :

8919710365 కు కాల్ చేయండి

సంపుటి : 6 | సంచిక : 327 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం : 21-07-2024 | పేజీలు : 3

నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రాధాన్యం

రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం' ప్రారంభోత్సవంలో సీఎం

టీ మీడియా,జులై 20,హైదరాబాద్ బ్యూరో :

రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలన్నదే ప్రజా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఏ నిరుద్యోగ సమస్య అయితే తెలంగాణ ఆకాంక్షకు బలమైన కారణమైందో ఆ సమస్యను పరిష్కరించే దిశగా అసెంబ్లీ సమావేశాల్లో స్పష్టమైన జాబ్ క్యాలండర్‌నుప్రకటించ బోతున్నామని చెప్పారు. ప్రతి ఏటా మార్చి 31 లోగా అన్ని శాఖల్లో ఏర్పడిన ఖాళీలను తెప్పించి జూన్ 2 నాటికి నోటిఫికేషన్ ఇచ్చి డిసెంబర్ 9 లోపు నియామక పత్రాలను ఎంపికైన అభ్యర్థుల చేతుల్లో పెట్టాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని సీఎం చెప్పారు. ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టివిక్రమార్క ఇతర మంత్రివర్గ సహచరులతో కలిసి ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన "రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం" కార్యక్రమాన్ని సీఎంలాంఛనంగా ప్రారంభించిన అనంతరం ప్రసంగించారు. సింగరేణి సంస్థ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో సివిల్స్‌లో ప్రిలిమ్స్ సాధించి మెయిన్స్‌కు ఎంపికైన యువతీ యువకులకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తారు.నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తుందని ముందు ప్రభుత్వంపై విశ్వాసం, నమ్మకం ఉండాలి. ఈ ప్రభుత్వం కచ్చితంగా, సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించి సమర్థులైన వారిని ఎంపిక చేస్తుందన్న నమ్మకం రావాలి. ఎంపికలోనూ కచ్చితంగా సామాజిక న్యాయం పాటిస్తుంది. ఎస్సీ, ఎస్టీ ఓబీసీ, మహిళా రిజర్వేషన్లు పాటిస్తుంది. ఎలాంటి అపనమ్మకాలు అవసరం లేదన్న భావన రావాలి. సంస్థపై నమ్మకం ఉంటే నిరుద్యోగుల ఫోకస్ అంతా ప్రిపరేషన్‌పై ఉంటుంది" అని ముఖ్యమంత్రి వివరించారు.

గ్రూప్ I, II, III. ప్యారా మెడికల్, పోలీస్, డీఎస్సీ, టెట్... ఇలా ఏ పరీక్షలైనా సరైన సమయంలో సమర్థవంతంగా నిర్వహించాలన్నదే ప్రభుత్వ ప్రాధాన్యత అని సీఎం చెప్పారు. కష్టపడే విద్యార్థులకు ఈ ప్రభుత్వం భుజం తడుతుందని భరోసానిచ్చారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 90 రోజుల్లోనే చిత్తశుద్ధితో 30 వేల ఖాళీలను భర్తీ చేసి నియామక పత్రాలను అందజేసిన విషయాన్ని గుర్తుచేస్తూ దాన్ని బట్టి ప్రభుత్వ ప్రాధాన్యతను అర్థం చేసుకోవచ్చని తెలిపారు.నాడు తెలంగాణ అంటే నిరుద్యోగానికి పర్యాయపదంగా ఉండేదని, తెలంగాణ ఏర్పడినప్పుడు 20, 22 ఏళ్ళ వయసున్న యువకులు ఉద్యోగం కోసం గత పదేళ్లలో ఎన్నో ఆశలు పెట్టుకుంటే ఆనాడు జరిగిన అనేక పొరపాట్ల వల్ల ఏ పరీక్షా సమయానికి జరక్క, పరీక్షా పత్రాలు లీకయి పల్లి బఠాణీల్లా మార్కెట్‌లో దొరకడం వంటి అనేక పరిణామాల వల్ల వారిలో నమ్మకం సన్నగిల్లడమే కాకుండా వారి జీవితంలో పదేళ్ల విలువైన కాలం వృధా అయిందని ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణ నుంచి యు పి ఎస్ సి 2024 లో విజయం సాధించిన అభ్యర్థులకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జ్ఞాపికను అందజేసి అభినందించారు.

రాజకీయాలలో ఎన్టీఆర్ ఒక బ్రాండ్

- సంకీర్ణ రాజకీయాలకు ఆయనే ప్రదాత
- చంద్రబాబు గురించే ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు
- గ్లోబల్ కమ్మ మహాసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

టీ మీడియా,జులై 20,హైదరాబాద్ బ్యూరో :

రాజకీయాలలో, లీడర్‌షిప్‌లో ఎన్టీఆర్ ఒక బ్రాండ్ అని, తాను ఈ స్థాయిలో ఉన్నానంటే ఆయన కూడా ఒక కారణమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ మహాసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్టీఆర్ తెచ్చిన సంకీర్ణ రాజకీయాలే ఈనాడు దేశాన్ని ఏలుతున్నాయన్నారు.ఈ దేశంలో ఇందిరా గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీకి ఎదురే లేదు అనుకున్న సమయంలో ఎన్టీఆర్ సంకీర్ణ రాజకీయాలను తీసుకువచ్చారన్నారు. ఈ రోజు దేశాన్ని ఏలుతున్న వారికి అవకాశం ఇచ్చింది నాడు ఎన్టీఆర్ తెచ్చిన సంకీర్ణ రాజకీయాల వల్లనే అన్నారు. నాడు టీడీపీ, జనతా పార్టీ సంకీర్ణం ఏర్పడిందన్నారు. ఆ రోజు జనతా పార్టీ గెలిచింది రెండే సీట్లు అని, ఒకటి గుజరాత్‌లో అయితే రెండోది ఎన్టీఆర్ మద్దతుతో హన్మకొండ అన్నారు. ఎన్టీఆర్ సంకీర్ణ రాజకీయాల ఆలోచనతోనే ఇప్పుడు అధికారంలో ఉన్నారని బీజేపీని ఉద్దేశించి అన్నారు.

కమ్మవారితోనే ఎక్కువ సంబంధాలు

కమ్మవారితో తనకు ఉన్న సన్నిహిత సంబంధాల గురించి నేను పెద్దగా చెప్పాల్సిన పని లేదన్నారు. యరపతినేని మాటలు వింటే కమ్మవారు తనను ఎంతగా అభిమానిస్తారో తెలిసిపోతుందన్నారు. తాను ఎన్టీఆర్ లైబ్రరీలో చదువుకున్నానని తాను ఉన్నతస్థానానికి రావడానికి అది ఎంతో ఉపయోగపడిందని గుర్తు చేసుకున్నారు. అనర్గళంగా మాట్లాడటం ఎన్టీఆర్ నుంచే నేర్చుకున్నట్లు చెప్పారు. ఈ మాట అందరి ముందు చెప్పడానికి కూడా తాను సంకోచించడం లేదన్నారు. మనకు అవకాశం ఇచ్చిన వారిని%%% అవకాశం వచ్చిన నేప థ్యాన్ని తక్కువ చేసి మాట్లాడవద్దని వ్యాఖ్యానించారు.

ఎన్టీఆర్ బ్రాండ్ క్రియేట్ చేశారు

ఎన్టీఆర్ కంటే ముందు 52 మంది కమ్మవారు ఎమ్మెల్యేలుగా ఉండేవారని చెబుతున్నారని, కానీ ఎన్టీఆర్ వచ్చాక ఆయన ఒక బ్రాండ్ అయ్యారని తెలిపారు. ఆయన ఇచ్చిన అవకాశాలతో ఏపీ, తెలంగాణలలో ఎంతోమంది రాజకీయ నాయకులుగా ఎదిగారని, ఇప్పుడు అన్ని పార్టీలలోనూ ఆయన అవకాశం ఇచ్చిన వారు ఉన్నారని తెలిపారు. ఈరోజు ఎన్టీఆర్‌ను విమర్శించేవారు%%% ప్రశంసించేవారు%%% అందరికీ ఆయనే అవకాశం ఇచ్చారన్నారు.

చంద్రబాబు గురించి

ఎన్టీఆర్‌తో పాటు ఎన్జీరంగా, వెంకయ్యనాయుడు, ఈరోజు చంద్రబాబు గురించి తాను ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదన్నారు. కులం అంటే వృత్తిని బట్టి వచ్చేది కాదని, కమ్మ అంటే అమ్మలాంటి వాళ్లని ప్రశంసించారు. మట్టిని నమ్ముకొని పని చేసి పదిమందికి సాయం చేసే కులం కమ్మకులం అన్నారు. ఎక్కడైతే సారవంత నేల ఉంటుందో%%% సమృద్ధి నీరు ఉంటుందో అక్కడ కమ్మవారు ఉంటారని చెప్పవచ్చునన్నారు. కమ్మవారు మట్టి నుంచి బంగారం తీయగలిగే శక్తి కలిగి ఉన్నారన్నారు. కమ్మలు వాళ్ల తాతలు%%% ముత్తాతల వలె పదిమందికి సాయం చేయాలని సూచించారు. ఉన్న ఊరును, భూమిని మరిచిపోవద్దని సూచించారు. సహాయం చేయడం మీ డీఎన్ఏ అని, అది మీ సహజ లక్షణమని, దానిని మరిచిపోవద్దని సూచించారు. కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, ఏపీతో అంతటా కమ్మవారు విస్తరించారన్నారు.

కాకరేపుతున్న రాజకీయం

-ఫిరాయింపులపై గవర్నర్‌కు కేటీఆర్ ఫిర్యాదు

టీ మీడియా, జులై 20,హైదరాబాద్ : ఫిరాయింపులు ఔర్ ఫిర్యాదులతో తెలంగాణ రాజకీయం కాక రేపుతోంది. మాంచి వర్షాకాలంలో కూడా వేడి పుట్టిస్తోంది. ఇది పార్టీని కాపాడుకునే టైమ్.. కంప్లయింట్ టైమ్ అంటోంది బీఆర్ఎస్. పార్టీ ఫిరాయింపులపై ఫిర్యాదులకు గులాబీ పార్టీ దండు కట్టింది. చలో రాజ్‌భవన్ అంటూ కేటీఆర్ నేతృత్వంలో గవర్నర్‌ని కలిశారు నేతలు

ఫిరాయింపులు ఔర్ ఫిర్యాదులతో తెలంగాణ రాజకీయం కాక రేపుతోంది. మాంచి వర్షాకాలంలో కూడా వేడి పుట్టిస్తోంది. ఇది పార్టీని కాపాడుకునే టైమ్.. కంప్లయింట్ టైమ్ అంటోంది బీఆర్ఎస్. పార్టీ ఫిరాయింపులపై ఫిర్యాదులకు గులాబీ పార్టీ దండు కట్టింది. చలో రాజ్‌భవన్ అంటూ కేటీఆర్ నేతృత్వంలో గవర్నర్‌ని కలిశారు నేతలు. గులాబీ గూటి నుంచి కాంగ్రెస్‌లోకి జారిపోతున్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై వేటు వేయాలంటూ విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర నేతలు రాజ్‌భవన్‌కు దండు కట్టారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో గవర్నర్ రాధాకృష్ణన్‌తో బీఆర్ఎస్ నేతలు భేటీ అయ్యారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై వేటు వేయాలంటూ గవర్నర్‌కు గులాబీ పార్టీ నేతలు ఫిర్యాదు చేశారు. ప్రోటోకాల్ ఉల్లంఘనలపై కూడా కంప్లయింట్ చేశారు. పార్టీ ఫిరాయింపులపై గతంలోనే స్పీకర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు చేసింది.ఫిర్యాదు పర్వం ముగిశాక కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో రాజ్యాంగంపై దాడి జరుగుతోందని ఆరోపించారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని కాంగ్రెస్ సర్కార్ తుంగలో తొక్కుతోందని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు

నిరుద్యోగ యువతకు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా ప్రశ్నించిన వారిపైనే దాడులు చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. కేటీఆర్‌కు పరిగి కాంగ్రెస్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ నేతలు గవర్నర్?ను కలిసి వినతి పత్రాలు ఇచ్చి రాజకీయం చేస్తున్నారని రామ్మోహన్ విమర్శించారు. పార్టీ ఫిరాయింపులకు శ్రీకారం చుట్టిన గులాబీ పార్టీ, ఇప్పుడు ఆరోపణలు చేయడం తగదన్నారు. గవర్నర్‌కి వినతి పత్రాలు ఇచ్చి హడావుడి చేస్తే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఫిరాయింపులు, ఫిర్యాదులు, కౌంటర్లతో తెలంగాణ రాజకీయం వేడెక్కింది.

బిఆర్ఎస్ బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం

-కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

టీ మీడియా,జులై 20,హైదరాబాద్ : నిరుద్యోగులను మోసం చేసిన బీఆర్ఎస్ సర్కారు బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. ఏరు దాటాక బోడిమల్లన చందాన వ్యవహరించారని ఆరోపించారు. తక్కువ సమయంలో ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్న ప్రభుత్వాల్లో మొదటికి కర్నాటకలోని సిద్దరామయ్యది అయితే.. రెండోది రేవంత్ రెడ్డిదే అంటూ కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఈ విషయంలో కేసీఆర్‌కు 9 ఏళ్లు పడితే.. రేవంత్ రెడ్డికి 8 నెలలే పట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. నిరుద్యోగులకు మద్దతుగా బిజెవైఎం ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ దగ్గర నిర్వహించిన

నిరుద్యోగ మహాధర్నాలో కిషన్ రెడ్డి మాట్లాడారు. ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపించి, వాటిని సరిచేస్తానని నిరుద్యోగులను నమ్మించి సీఎం కుర్చీ ఎక్కిన రేవంత్ రెడ్డి ఈ రోజు అదే నిరుద్యోగులపై లాఠీలు ఝుళిపిస్తున్నారంటూ విరుచుకుపడ్డారు.

కిషన్ రెడ్డి వీడియో చూడండి..

కాంగ్రెస్ ప్రభుత్వతీరుపై ఈటల ఫైర్..

కాంగ్రెస్ ప్రభుత్వతీరుపై నిప్పులు చెరిగారు ఎంపీ ఈటల రాజేందర్. నిరుద్యోగులను నిండా ముంచిన పార్టీ కాంగ్రెస్ అంటూ మండిపడ్డారు.. బీజేవైఎం తలపెట్టిన మహాధర్నాలో పాల్గొన్న ఈటల రాజేందర్ సీఎం రేవంత్‌రెడ్డిని టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పించారు. ఎన్నికల ముందు ఓట్ల కోసం నిరుద్యోగుల చుట్టూ తిరిగిన రేవంత్ సీఎం అయ్యాక అదే నిరుద్యోగులను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఓట్ల కోసం నిరుద్యోగుల చుట్టూ తిరిగారు.. సీఎం అయ్యాక నిరుద్యోగులను మరిచారంటూ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరుద్యోగులే బుద్ధి చెబుతారంటూ ఫైర్ అయ్యారు.

మూసీ ప్రక్షాళనతో విశ్వనగరానికి మరింత శోభ

- హైడ్రా ద్వారా సమస్యల సత్వర పరిష్కారం
- గోపన్‌పల్లి ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి

టీ మీడియా,జులై 20,హైదరాబాద్ : మురికికూపంగా మారిన మూసీని సుందరీకరణ చేయడంతో పాటు హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దడం తమ ప్రభుత్వం ముందున్న లక్ష్యమని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చెప్పారు. హైదరాబాద్ నగర సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంతో పాటు విపత్తుల నిర్వహణకు హైడ్రా (%న్ణ=ూూూ%) అనే సరికొత్త వ్యవస్థను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గోపన్‌పల్లిలో కొత్తగా నిర్మించిన ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం జెండా ఊపి ఉమెన్ బైకర్స్‌ను అనుమతించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ, ఈ ఫ్లైఓవర్ ద్వారా శేరిలింగంపల్లి అభివృద్ధి చెందుతుందని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తమ ప్రభుత్వానిదని చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందుకోసం త్వరలోనే ప్రణాళికలు సిద్ధం చేసి లక్షా 50 వేల కోట్లతో పనులకు శ్రీకారం చుడతామని వివరించారు. రానున్న ఐదేళ్లలో ప్రపంచ నలుమూలలు పర్యాటకులు సందర్శించేలా మూసీ అభివృద్ధికి సంపూర్ణ ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. మూసీని చూడగానే ప్రజాప్రభుత్వం గుర్తొచ్చేలా తీర్చిదిద్దుతామని చెప్పారు.

ఆరు జిల్లాల్లో కుండపోత వర్షాలు నమోదు

మిగతా 3లో..

ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని బీజేపీ వదిలి పెట్టదు

● కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి

టీ మీడియా, జులై 20, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో జిల్లా అధ్యక్షులు డి. నారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై రాజకీయ, వ్యవసాయ తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదిండం జరిగింది. సమావేశానికి ముఖ్య హాజరైన బిజెపి కిసాన మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణను కెసిఆర్ పదేళ్లలో అప్పుల ఊబిలోకి నెట్టివేస్తే వంద రోజులలో ఆరు గ్యారంటీల మాటున 420 హామీలను నెరవేరుస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజల ఆశలను వమ్ము చేసిందని తీవ్రంగా ఆక్షేపించారు. ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకోవడంలో ఉన్న ఉత్సాహం సర్పంచ్, ఎంపిటీసీ, జడ్పిటిసి ఎన్నికలపై లేదని ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల గ్రామాలకు నిధులు రావడం లేదని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను సైతం పక్కదారి పట్టించి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని ఎగ్గొట్టి రుణమాఫీ చేశానని కాంగ్రెస్ గొప్పలు చెబుతుందని రైతులందరికీ ఏలాంటి ఆంక్షలు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని పట్టాదారు రైతులకు కౌలు రైతులకు రైతు భరోసా విడుదల చేయాలని రైతు కూలీలకు 12,500 ఆర్థిక తోడ్పడు ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన వెంటనే ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు యువ వికాసం కింద ఐదు లక్షల విద్య భరోసా కార్డు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ ప్రతి నిరుద్యోగికి 4 వేల నిరుద్యోగ భృతి హామీలు ఎండమావిగా మారాయని ఏడు నెలలైనా ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని రేషన్ కార్డు లేకపోవడం వల్ల గ్యాస్ కనెక్షన్, ఆయుష్మాన్ భారత్, పీఎం ఆవాస్ యోజన ఉచిత రేషన్ బియ్యం వంటి సంక్షేమ పథకాలు అందక ప్రజలు ఆందోళనలో ఉన్నారని జిల్లాలో దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

గత ప్రభుత్వంలో గొర్రెల పంపిణీ స్కీం లబ్ధిదారుల డీడీలను తిరిగి ఇవ్వాలని అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రతి అసెంబ్లీకి 3,500 ఇందిరమ్మ ఇండ్ల ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ ఒక్క ఇంటికి పునాదివేయలేదని లబ్ధిదారుల ఎంపిపై దృష్టి లేదని జిల్లా వ్యాప్తంగా లబ్ధిదారుల ఎంపికకు నిబంధనలు ప్రకటించి ప్రతి ఒక్క లబ్ధిదారునికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, ఎద్దుల రాజవర్ధన్ రెడ్డి, దేవరకద్ర అసెంబ్లీ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి, మున్నూరు రవీందర్, బి శ్రీశైలం, జ్యోతి రమణ, చిత్తారి ప్రభాకర్, ఏ.రామన్ గౌడ్, కె.మాధవరెడ్డి, గౌని హేమారెడ్డి, ఏ సీతారాములు, బండారు కుమారస్వామి, ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి, బండారు కుమారస్వామి, సుమిత్రమ్మ, బాశెట్టి శీను, ధారా సింగ్, శ్రీనివాస్ గౌడ్, ముప్పూరి చెన్నయ్య, బోయల రాము, పెద్దిరాజు, శ్రీనివాస్ రెడ్డి, మోర్చాల జిల్లా అధ్యక్షులు అశ్విని రాధా, శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, ప్రవీణ్ కుమార్, రవి నాయక్, ఎండి ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● డిఎంహెచ్ఓ డాక్టర్ చంద్ర మోహన్

టీ మీడియా, జులై 20, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా ప్రజలు వర్షాలు పడుతున్న కారణంగా అప్రమత్తంగా ఉండాలని పలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్ర మోహన్ తెలిపారు. జిల్లా నందు కురుస్తున్న వర్షాలకు ముఖ్యంగా గ్రామాలలో దగ్గు, జలుబు, గొంతు నొప్పి, జ్వరం, కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు, శ్వాసకోశ సమస్యలు, తిన్న ఆహారం జీర్ణంకాక పోవడం వంటివి సీజనల్ వ్యాధులుగా చెప్పుకోవచ్చు. అంతేకాకుండా వర్షాకాలంలో వచ్చే మరి కొన్ని వ్యాధులు ఇన్ఫ్లుఎంజా, మలేరియా, డెంగ్యూ జ్వరం, టైఫాయిడ్ జ్వరంతో పాటు హెపటైటిస్- ఏ. ఈ వ్యాధులు ప్రధానంగా వెలుగు చూస్తుంటాయి. ఈ వ్యాధులు బారిన అన్నీ వయసుల వారు పడుతుంటారు. కానీ చిన్న పిల్లలు, వృద్ధుల్లో ఈ వ్యాధుల వలన ఎక్కువ హానీ ఉంటుందని , అందరూ ఇళ్లలో ఆహార పదార్థాలపై మూతలు ఉంచుకోవాలని. నీటిని కాచి వడపోసి త్రాగాలని మరి పరిశుభ్రతను పాటించాలని, భోజనానికి ముందు మరుగుదొడ్డికి వెళ్లి వచ్చిన అనంతరం సబ్బుతో చేతులు కడుకోవాలని తెలిపారు. జిల్లా నందు ఓఆర్ఎస్ డిపోలను ఏర్పాటు చేసి అత్యవసర మందులతో ఇంటింటి ఫీవర్ సర్వే చేస్తున్నారని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఆశా కార్యకర్తలు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యాధికారులు సిబ్బందితో అనగా ఏఎన్ఎంలు, హెల్త్ సూపర్వైజర్లతొ , ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి, ఎవరికైనా వైద్యము నందు ఇబ్బందులు ఉన్న వారిని తక్షణమే 108 సహాయంతో జిల్లాకు పంపాలని డాక్టర్ జయ చంద్ర మోహన్ తెలిపారు.

ర్యాగింగ్ రహిత సమాజంగా రూపు దిద్దుకోవాలి

● రజని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

టీ మీడియా, జులై 20, వనపర్తి బ్యూరో :

ర్యాగింగ్ రహిత సమాజం రూపుదిద్దుకోవాలని రజని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వనపర్తి ప్రధాన సివిల్ కోర్టు న్యాయమూర్తి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్కాలర్స్ డిగ్రీ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ర్యాగింగ్ పై అవగాహన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు విద్యాసంస్థల్లో ర్యాగింగ్ కు దూరంగా ఉండాలని సూచించారు . ర్యాగింగ్ లకు పాల్పడితే ఎన్నో అనర్థాలు,దుష్పరిణామాలు చోటు చేసుకుంటాయి. సీనియర్ విద్యార్థులు జూనియర్ పిల్లలను శారారికంగా,మానసికంగా వేధించడం తో పాటు అనేక ఇబ్బందులకు పాల్పడడం సరి కాదన్నారు. ర్యాగింగ్ రహిత సమాజం కోసం న్యాయవ్యవస్థలో చట్టాలు రూపొదిద్దుకున్నామని వివరించారు. తమిళనాడు, తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో ప్రత్యేక చట్టాలను ఇందుకోసం తీసుకొచ్చారన్నారు. 1999 లో విశ్వ జాగృతి

మిషన్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజనాల కేసు నమోదయిందని ఇందుకోసం 2021లో తీర్పు వెలువరించారని చెప్పారు. విద్యార్థులను ఆటపట్టించడం, అసభ్యంగా ప్రవర్తించడం, రౌడీలాగా క్రమశిక్షణ రహితంగా వ్యవహరించడం, అవమాన పరచడం ర్యాగింగ కు సహకరించడం, ప్రేరేపించడం వంటివి ర్యాగింగ్ నేరం కింద వస్తుందని చెప్పారు. నేరపూరితంగా, బలవంతంగా దాడి చేయడం అక్రమ నిర్బంధ గాయపరించడం బలవంతంగా అఘాయిత్యాలకు పాల్పడం వంటివి ర్యాగింగ్ పరిధిలోకి వస్తాయన్నారు.ర్యాగింగ్ పాల్పడితే 6 నెలల నుంచి 10 ఏండ్ల వరకు జైలు శిక్ష ఉందని 2000 మొదలుకొని 50 వేల వరకు జరిమాన విధిస్తారని చెప్పారు. ర్యాగింగ్ నిరోధం కోసం ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్.18001805522 నెంబర్ ను ప్రవేశపెట్టిందని చెప్పారు. ఈ సందర్భంగా సఖి కేంద్రం కార్యనిర్వాకురాలు కవిత మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి మళ్లించాలని,ఆకతాలయా పనులకు దూరంగా ఉండాలని సూచించారు.సఖి కేంద్రం ద్వారా మహిళా బాధితులకు అందే సేవలను వివరించి అవగాహన కల్పించారు. సమాజంలో పీడనకు బాధలకు గురై మహిళలు సఖి కేంద్రం ను సంప్రదించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఇందుకోసం 181 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసాచారి, డి కృష్ణయ్య,నరేంద్రబాబు, శ్రీదేవి, కళాశాల ప్రధానాచార్యులు సైదులు, డైరెక్టర్ జగదీశ్వర్ కళాశాల సిబ్బంది విద్యార్థులు , లోక్ అదాలత్ సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జూరాల ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్

టీ మీడియా, జులై 20, వనపర్తి బ్యూరో :

నది పరివాహక లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.శినివారం ఆత్మకూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి సీజన్ వ్యాధుల ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు. అమరచింత మండలం నందిమల్ల గ్రామపంచాయతీ పరిధిలోని సంపద వనాలు ఉపాధి హామీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ శనివారం ఆత్మకూర్ ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు తాగునీటి వసతి, వంట గది, మరుగుదొడ్లు సహా అన్ని పక్కాగా ఉండేలా మరమ్మతులకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి ఈ ,డి ఆర్ డి ఓ తహసీల్దార్,ఎంపీడీవో, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీని మర్యాద పూర్వకంగా కలసిన బిఆర్ఎస్ నాయకులు

టీ మీడియా, జులై 20, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లాకు నూతనంగా విచ్చేసిన జిల్లా ఎస్పి గిరిధర్ ని మర్యాదపూర్వకంగా బి.ఆర్.ఎస్ నేతలు కలసి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. ఎస్పి గిరిధర్ మాట్లాడుతూ జిల్లా శాంతిభద్రత విషయంలో నాయకులు,ప్రజలు సహకరించాలని కోరారు.బి.ఆర్.ఎస్ పార్టీ అన్ని విధాలుగా తమరికి సహకరిస్తుందని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, కంచె.రవి, మాజీ కౌన్సిలర్. ఉంగ్లం. తిరుమల్ నాయకులు స్టార్.రహీమ్,తోట.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కె.ఎల్.ఐ పంపులను ప్రారంభించి ఆయకట్టుకు నీళ్ళు వదలాలి

● ఇంజినీర్ ఇన్ చీఫ్ కి ఫోన్ చేసిన మాజీ మంత్రి

టీ మీడియా జులై 20, వనపర్తి బ్యూరో :

రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఈ.ఎన్.సి ఇరిగేషన్ అనిల్ కుమార్ తో ఫోన్లో మాట్లాడుతూ కె.ఎల్. ఐ పంపులను వెంటనే ప్రారంభించి ఆయకట్టుకు నీళ్ళు వదలాల్సిందిగా కోరారు. ఒక్కరోజు ఆలస్యమైనా ఒక టి.ఎం.సి మనం నష్టపోతామని అని పైగా కృష్ణాకు ఎప్పుడు పైనుంచి నీళ్ళు వచ్చినా మాజీ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ ప్రజాప్రతినిధులను, అధికారులను అప్రమత్తం చేసి ఉమ్మడి జిల్లాలోని అన్ని పంపులు ప్రారంభిపజేసేవారు. అందువల్ల కె.ఎల్. ఐ పంపులను తక్షణం ప్రారంభించి నీళ్ళు వదలాలని కోరారు.అలాగే పాలమూరు పంపుతో నార్లాపూర్ నింపడం ప్రారంభించాలిసిందిగా సూచించడం జరిగింది స్పందించిన ఈ.ఎన్.సి వెంటనే చర్యలు తీసుకొంటామని అన్నారు.

సమస్యలు ఫిర్యాదులకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

టీ మీడియా, జులై 20, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా

ఎడతెరపి లేని వర్షాల వల్ల ఇబ్బందులు, రైతు రుణమాఫీకి సంబంధించిన సమస్యల పరిష్కారం కొరకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ శనివారం ప్రకటనలో తెలిపారు.కంట్రోల్ రూమ్ మెంబర్లు 08545 - 220351, 08545-233525. జిల్లాలో ఎడతెరపి లేని వర్షాలు కురుస్తున్నాయి. కాబట్టి ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సమస్యలు ఫిర్యాదులకు కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సూచించారు.

అదేవిధంగా రైతు రుణ మాఫీ లో రైతులకు ఏమైనా ఫిర్యాదులు ఉంటే టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయాలన్నారు.రానున్న రెండు మూడు రోజుల్లో మరిన్ని వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడం జరిగిందని, అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్గాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే కలెక్టరేట్ లో పరిష్కరించేందుకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కంట్రోల్ రూం నెంబర్ వారం మొత్తంలో జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురవడంతో మట్టి మిద్దెలు తడిచి కూలిపోయే ప్రమాదం ఉంటుందని దీనిని దృష్టిలో ఉంచుకొని గ్రామ స్థాయిలో పంచాయతీ సెక్రెటరీలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పాతబడి, శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి అందులో నివాసం ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. అదే సమయంలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

వైభవంగా మౌలాలి స్వామి జార్తులు

● అశేష సంఖ్యలో తరలివచ్చిన జనం..

టీ మీడియా, జులై 20,మహానంది:

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో మౌలాలి స్వామి జార్తుల వేడుకలు సందర్భంగా శనివారం వైభవంగా నిర్వహించారు.కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు, ఆధ్వర్యంలో మౌలాలి స్వామికి ప్రత్యేక ఫాతెహాలు, గంధాన్ని సమర్పించారు.మొహరం పండుగ ముగిసిన మూడు రోజులకు మౌలాలి స్వామి జార్తులు వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీ వస్తుంది. శుక్రవారం రాత్రి మౌలాలి స్వామి అగ్ని ప్రవేశానికి, అశేష సంఖ్యలో భక్తులు పాల్గొని, ఎంతో కన్నులవిందుగా ఈ వేడుకలు నిర్వహించారు. పీర్ల చావిడి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మౌలాలి స్వామి పీరుకు దట్టీలు, పూల సూచికలు, హస్తాలు, గొడుగులు, ప్రత్యేకంగా అలంకరించారు. రాత్రి నుండి ఉదయం వరకు స్థానికులే కాక పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారికి పూల సూచికలు, కానుకలు సమర్పించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.మౌలాలి స్వామి పీరు ఊరేగింపు సందర్భంగా భక్తులు వేలాది సంఖ్యలో, తరలిరావడంతో గ్రామం కిటకిటలాడింది. ప్రజలందరూ కులమతాలకతీతంగా మౌలాలి స్వామి పీరు దగ్గరికి వెళ్లి బొరుగులు, చక్కెర, టెంకాయలు సమర్పించిమొక్కులు తీర్చుకున్నారు.బాజాలు, తప్పెట్ల నడుమ గ్రామోత్సవం నిర్వహించారు.మౌలాలి స్వామి పీరు ఊరేగింపులో వేలాది సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేసిన, నంద్యాల డిఎస్పి రవీంద్రనాథ్ రెడ్డి, నంద్యాల తాలూకా రూరల్ సీఐ శివకుమార్ రెడ్డి, మహానంది ఎస్ఐ నాగేంద్రప్రసాద్, పోలీస్ సిబ్బంది కి కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, ప్రజలు, అభినందనలు తెలిపారు.

ఉన్నత పాఠశాల లో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

● పాల్గొన్న సి ఇ ఓ తహబిలాల్,ఎస్పై ఓంకార్ యాదవ్

టీ మీడియా,జులై 20,పెద్దపల్లి బ్యూరో:

కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని ఇప్పలపల్లి గ్రామ పరిధిలో గల క్రిసెంట్ ఉన్నత పాఠశాల లో కంప్యూటర్ ల్యాబ్ మరియు వన మహోత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీరాంపూర్ ఎస్సై శ్రీ ఓంకార్ యాదవ్ మరియు క్రిసెంట్ పాఠశాలల సీఈవో సయ్యద్ తహబిలాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరు రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాలను ప్రారంభించారు.వనమహోత్సవంలో భాగంగా చెట్లను నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై ఓంకార్ యాదవ్ మాట్లాడుతూ పిల్లలు శ్రద్ధగా చదవాలని తల్లిదండ్రులు ఆకాంక్షలను నెరవేర్చాలని సమాజంలో క్రమశిక్షణతో జీవితాన్ని కొనసాగించాలని చరవాణి నీ ఉపయోగించడం తగ్గించాలని మీకు ఎప్పుడైనా ఎక్కడైనాసమస్య ఎదురైతే పోలీస్ స్టేషన్ కి లేక 100కు సమాచారాన్ని అందిస్తే మేము వచ్చి చర్య తీసుకుంటామని విద్యార్థులకు సూచించారు. మరియు సీఈఓ తహాబిలాల్ మాట్లాడుతూ సయ్యద్ తహబిలాల్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో కంప్యూటర్ ప్రాధాన్యత ను వివరిస్తూ, ప్రతి ఒక్కరికి కంప్యూటర్ పరిజ్ఞానం ప్రాముఖ్యతను గుర్తించాలని నేటి సమాజంలో కంప్యూటర్ నైపుణ్యాలు అవసరమని చిన్ననాటి నుండి మా విద్యార్థులకు దీనిపట్ల అవగాహన కలిగించి నైపుణ్యం పెంచాలని ఉద్దేశంతో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి స్వచ్ఛమైన చెట్ల గాలి ప్రధాన పాత్ర పోషిస్తుంది అని, కావున ప్రతి చోట చెట్ల ను పెంచి వాటిని సంరక్షించే బాధ్యత మన అందరి పైన ఉండాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ప్రిన్సిపాల్ సయ్యద్ నసీర్, ఎం.డి.జాఫర్, ఉపాధ్యాయులు రాజ వీర్, షరీఫ్ ఆలీ నాజీ మ్ కృష్ణ పద్మజ ఫర్జానా తదితర ఉపాధ్యాయ బృంద%శీ% మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులు మొక్కజొన్న పంటలో జాగ్రత్తలు తీసుకోవాలి

● మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి..

టీ మీడియా, జులై 20, మహానంది:

మహానంది మండలంలో మొక్కజొన్న పంటను అధిక విస్తీర్ణంలో రైతులు సాగు చేస్తున్నారని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి శనివారం పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం అధికంగా వర్షాలు కురుస్తున్నందున మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు గమనించడం జరిగిందని,ఇది ఆశించినప్పుడు ఆకుల పైన రంధ్రాలు కనిపిస్తాయని తెలిపారు.మొవ్వు లోపల పురుగు విసర్జన మల పదార్థము కూడా కనిపిస్తూ ఉంటుందని, దీని నివారణకు మొక్కజొన్న విత్తనానికి ఇమిడా క్లోప్రిడ్ అనే మందుతో ఐదు మిల్లీలీటర్లు కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. కత్తెర పురుగు నివారణకు తొలి దశలో, విత్తిన ఏడు నుండి పది రోజుల లోపల పురుగు గుడ్లు నివారణకు, వేప నూనెను ఎకరాకు ఒక లీటర్ చొప్పున పిచికారి చేయాలన్నారు. ఎకరాకు ఐదు చొప్పున లింగాకర్షక బుట్టలు వాడుట ద్వారా, పురుగు ఉధృతిని తెలుసుకోవచ్చు అని, పురుగును గమనించిన వెంటనే అశ్రద్ధ చేయకుండా, ఇమామెక్టిన్ బెంజోయేట్ అనే మందును 0.4 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి అన్నారు. తర్వాత వారం రోజులకు తయోడికార్బ్ అనే మందును 1 గ్రాము ఒక లీటర్ నీటికి లేదా స్పైనిటోరం అనే మందును 0.5 మి. లీ ఒక లీటర్ నీటికి లేదా క్లోరంటినిలిప్రోల్ అనే మందును 0.4 మి. లీ ఒక లీటర్ నీటికి లేదా స్పైనో సాడ్ అనే మందును 0.3 మి. లీ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని, పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు 10 కిలోల తవుడు, రెండు కిలోల బెల్లం , రెండు నుండి మూడు లీటర్ల నీరు కలిపి 24 గంటలు పులియబెట్టి, సుడులలో వేసుకునే ముందు 100 గ్రాముల తయోడీకార్బ్ మందుని కలుపుకొని,విషపు ఏరగా తయారు చేసుకుని మొక్క సుడిల్లో వేయడం ద్వారా పురుగును సమర్థవంతంగా నివారించవచ్చు అని పేర్కొన్నారు.పొలంలో ముంపు నీటిని వీలైనంత త్వరగా బయటకు పంపించాలని, వర్షాలు ఆగిన తర్వాత, పొలాలు ఆరిన తర్వాత ఎకరానికి 25 కిలోల యూరియా, 25 కిలోల పొటాష్ ఎరువులను పై పాటుగా వేయాలని,మల్టీ-కే లేదా మల్టీ- పీ లేదా 19:19:19 లాంటి పోషకాలను ఆకుల పైన పిచికారి చేసుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో ఏ ఈ ఓ శ్రీనివాసరెడ్డి, వి ఏ ఎ మధు,తమ్మడపల్లె గ్రామ రైతులు పాల్గొన్నారు.

మన ఊరి బడిని బాగు చేసుకుందాం

● పలుస శంకర్ గౌడ్

టీ మీడియా, జులై 20, వనపర్తి బ్యూరో :

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాపర్ల గ్రామంలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల గజిటెడ్ హెడ్మాస్టర్ పలుస శంకర్ గౌడ్ధ్యక్ష స్థానం వహించి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. మన ఊరి బడిని మనమే బాగు చేసుకోవాలని అందుకు ఊరి పెద్దలు సహకరించాలనీ కోరారు. ఈ సమావేశంలో పాఠశాలలో పిల్లల సంఖ్యను పెంచడం, పిల్లల ప్రగతి హాజరు, మధ్యాహ్న భోజనం మొదలైన అంశాలపై చర్చించడం జరిగింది. గ్రామ పెద్దలు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి అందరం సహకరిస్తాము అన్నారు. ఈసమావేశంలో విక్రమ్ గౌడ్, మాజీ యంపీటీసి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జయమ్మ, రైతు సంఘం నాయకుడు స్వరాజ్యం బాబు రెడ్డి , ఎస్ఎంసి మాజీ చైర్మన్ మన్నెం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మైనోద్దీన్ ,బాలమ్మ, శ్రీధర్, విద్యా వాలంటీర్లు కవిత, శివాని పాల్గొనారు. తల్లిదండ్రుల మధ్య పిల్లల యొక్క ప్రగతి గురించి చర్చ జరిగింది . సమావేశం సృహద్భావ వాతావరణంలోవందన సమర్పణతో ముగిసింది మధ్యాహ్న భోజనంను తల్లిదండ్రులు పరిశీలించటం జరిగింది.

చిన్నారులకు అక్షరాభ్యాసం

టీ మీడియా, జులై 20, గోదావరిఖని ప్రతినిధి:

గోదావరిఖని 38వ డివిజన్ ఇందిరానగర్ అంగన్ వాడీ కేంద్రంలో చిన్నారులకు శనివారం అక్షరభ్యాసం కార్యక్రమం చేపట్టారు. అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు జి. రజిత ఆధ్వర్యంలో అమ్మ మాట-అంగన్ వాడీ బాట కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేపట్టారు. అంగన్ వాడీ కేంద్రానికి హాజరైన పిల్లలకు పలక పై అక్షరాలు దిద్దించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాలు ముందుంటాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల మేరకు అంగన్ వాడీ కేంద్రాల్లో గర్భిణీలకు, చిన్నారులకు పౌష్టికాహారం లభించడంతో పాటు నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. పరిసరా ప్రాంత ప్రజలు, పోషకులు తమ తమ పిల్లలను సమీప అంగన్ వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా అరుణ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సిఐ పురేందర్ రెడ్డి సస్పెండ్..

● అందంగా ఉన్నావ్.. అక్కడికి వచ్చెయ్!

● పర్సనల్‌గా మేసేజీలు.. వాట్సాప్‌లో చాట్

టీ మీడియా, జులై 20, హైదరాబాద్:

ఓ మహిళపై అనుచితంగా ప్రవర్తించిన సనత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పురేందర్ సస్పెండ్ అయ్యారు. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కోసం వచ్చిన మహిళతో సీఐ అసభ్యంగా ప్రవర్తించినట్టు తెలుస్తోంది. అందంగా ఉన్నావ్.. అక్కడికి రావాలని చాటింగ్ చేసినట్టు సమాచారం. దీంతో బాధితురాలు సైబ

ఆరు జిల్లాల్లో కుండపోత వర్షాలు నమోదు

-హైదరాబాద్ వాతావరణ శాఖ

టీ మీడియా,జులై 20,హైదరాబాద్ : రాష్ట్రంలో ఆరు జిల్లాల్లో కుండపోత వర్షాలు నమోదయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలం పెద్దంపేటలో కుంభవృష్టి కురిసింది. గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు ఇక్కడ 20.7 సెంటీమీటర్ల వాన పడింది. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం దేవులవాడలో 17.2 సెం.మీ. వర్షపాతం నమోదైంది. ఆ రెండు జిల్లాలతోపాటు కుమురం భీం ఆసిఫాబాద్, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, నిర్మల్ జిల్లాల్లో ఏకధాటిగా వర్షం కురిసింది. జోరుగా కురుస్తున్న వర్షాలకు పలుచోట్ల వాగులూ వంకలూ పొంగిపొర్లుతుండగా.. కాలనీలు జలమయమయ్యాయి. కొన్నిచోట్ల రహదారులు కొట్టుకు పోయాయి. పొలాలు నీటమునిగాయి. ఉమ్మడి ఆదిలాబాద్ వ్యాప్తంగా భారీ వర్షాలు పడ్డాయి. మంచిర్యాల జిల్లా భీమిని మండలం ఖర్జి భీంపూర్‌లో ప్రధాన రహదారి కోతకు గురై రాకపోకలు నిలిచిపోయాయి. కమలాపూర్ ప్రాజెక్టు ఎడమ కాల్వ కోతకు గురై నీరు వృథాగా పోతోంది. కోటపల్లి మండలం లింగన్నపేట-ఏదుల బంధం

గ్రామాల మధ్య రహదారి తెగిపోయి పదికి పైగా గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కాగజ్‌నగర్ పట్టణం, మండలంలోని గ్రామాల్లో పలు కాలనీలు ముంపునకు గురయ్యాయి. కొన్నిచోట్ల మోకాలిలోతు వరకు వరద నీరు ఇళ్లలోకి చేరింది. ఇళ్లలోని వస్తు సామగ్రి తడిసి ముద్దయ్యింది. కొన్నిచోట్ల వరద బాధితులు గురువారం రాత్రంతా జాగరణ చేశారు. కాగజ్‌నగర్ మండలంలోని బురదగూడ రిజర్వాయర్‌లో నీటి మట్టం పెరిగి శుక్రవారం కట్టకు గండి పడింది.

ఉమ్మడి వరంగల్‌లో గురువారం సాయంత్రం నుంచి శుక్రవారం వరకు విస్తారంగా కురిసిన వానలతో భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో జనవనరులు పొంగిపొర్లుతున్నాయి. గోదావరిలో వరద ప్రవాహం పెరిగింది. ములుగు జిల్లా వెంకటాపురం మండలం తానిపర్తి గ్రామానికి చెందిన బానారి పగిడిద్దరాజు(43) గురువారం మధ్యాహ్నం అలుబాక సమీపంలోని గోదావరిలో చేపల వేటకు వెళ్లి గల్లంతయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దామెరకుంట-గంగపురి మధ్య ఉప్పొంగుతున్న అలుగు వాగులోంచి శుక్రవారం తెల్లవారుజామున దామెకుంట వైపు వెళ్తున్న సరకు రవాణా ట్రాలీ వాహనం కొట్టుకుపోయింది. డ్రైవర్ వాహనంపైకి ఎక్కి కేకలు వేయడంతో గమనించిన గ్రామస్థులు అతన్ని రక్షించారు. మహాముత్తారం మండలం కేశవాపూర్ సమీపంలోని పెద్దవాగు ఉప్పొంగింది. ప్రధాన రహదారిలోని లోలెవల్ వంతెన పైనుంచి వరద ప్రవహించడంతో శుక్రవారం మధ్యాహ్నం వరకు 10 గ్రామాలకు రాకపోకలు నిలిచాయి. శనివారం ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్లు వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది. ఈ జిల్లాలకు 'రెడ్' అలర్ట్ జారీ చేసింది. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని.. 'ఆరెంజ్' హెచ్చరికలు జారీ చేసింది.

లష్కర్ బోనాలకు సర్వం సిద్ధం

-పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు..

టీ మీడియా,జులై 20,హైదరాబాద్ :

లష్కర్ బోనాలకు సర్వం సిద్ధమైంది. అమ్మవారి ఆలయంతోపాటు పరిసర ప్రాంతాలను ప్రత్యేకంగా అలకరించారు. అమ్మవారి నామస్మరణ, పోతురాజుల నృత్యాలు, శివసత్తుల పూనకాలతో రేపు సికింద్రాబాద్ మారుమోగనుంది. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ఉజ్జయి

రేపటి లష్కర్ బోనాలకు సర్వం సిద్ధమైంది. అమ్మవారి ఆలయంతోపాటు పరిసర ప్రాంతాలను ప్రత్యేకంగా అలకరించారు. అమ్మవారి నామస్మరణ, పోతురాజుల నృత్యాలు, శివసత్తుల పూనకాలతో రేపు సికింద్రాబాద్ మారుమోగనుంది. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ఉజ్జయినీ మహంకాళి బోనాలు ఘనంగా నిర్వహించనున్నారు. రేపు తెల్లవారుజామున వేద మంత్రోచ్చారణలతో ఆలయ ద్వారం తెరవనున్నారు. ప్రత్యేక పూజల అనంతరం బోనాలు సమర్పించేందుకు

భక్తులకు అనుమతించనున్నారు. నగరం నలుమూలల నుంచి భక్తులు తరలి వచ్చి అమ్మవారి దర్శనం చేసుకోనున్నారు. సాయంత్రం ఫలహారం బండ్ల ఊరేగింపు జరగనుంది. దీని కోసం ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాటు చేశారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు అధికారులు. వీఐపీల తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉండనుండటంతో.. పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. అన్ని శాఖల సమన్వయంతో బోనాల సమర్పణ నుంచి పలహారం బండ్ల ఊరేగింపు, మరుసటి రోజు జరిగే రంగం %-% భవిష్యవాణి కార్యక్రమాల వరకు అన్నీ సజావుగా సాగేలా చర్యలు తీసుకున్నారు. హైదరాబాద్ నుంచే కాదు విదేశాల నుంచి సైతం అమ్మవారి దర్శనం కోసం తరలివస్తున్నారు భక్తులు. రేపు భక్తుల తాకిడి ఎక్కువగా ఉండనుండటంతో.. ఇవాళే మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆలయంలో ఏర్పాట్లపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

బోనాల సందర్భంగా దాదాపు 15 వందల మంది పోలీసులతో కట్టదిట్టమైన భద్రతను ఏర్పాటు చేస్తోంది తెలంగాణ ప్రభుత్వం. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వివిధ శాఖల అధికారులతో ప్రత్యేకంగా కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. మరోవైపు బోనాల సందర్భంగా 175 ప్రత్యేక బస్సులు నడపనుంది తెలంగాణ ఆర్టీసీ. లష్కర్ బోనాల సందర్భంగా రేపు, ఎల్లుండి రెండు రోజులపాటు అమ్మవారి ఆలయం పరిసరా ప్రాంతాల్లోని అన్ని ప్రధాన రహదారుల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలను విధించారు. అమ్మవారిని దర్శించుకునే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పలు మార్గాల్లో రెండు రోజులపాటు ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లు హైదరాబాద్ నగర కమిషనర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. జాతర ముగిసేవరకు ఆంక్షలు కొనసాగుతాయన్నారు కమిషనర్. ట్రాఫిక్ దృష్ట్యా రేపు రైల్వేస్టేషన్‌కు వెళ్లాలనుకునే వారు ముందుగానే ఇంట్లోంచి బయలుదేరితే మంచిదని సూచించారు.

మొత్తంగా.. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈసారి బోనాలను చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మంత్రులు ఎప్పటికప్పుడు బోనాల ఏర్పాట్లపై వరుస సమీక్షలు నిర్వహిస్తున్నారు. గతేడాది కంటే ఎక్కువ నిధులు కేటాయించి.. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేశారు.

విద్యుత్ ప్రమాదాలపై ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి

- విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి..

టీ మీడియా, జులై 21, మహానంది:

మహానంది మండలంలో ఎడతెరపి లేకుండా మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు, రైతులు విద్యుత్ ప్రమాదాలపై పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం గాజులపల్లె సబ్ స్టేషన్ నందు రైతులు, ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ..వర్షాకాలంలో రైతన్నలు పొలాల వద్ద తమ స్టార్టర్ డబ్బాలతో పాటు కేబుల్ తీగలను నారుమళ్లకు దూరంగా ఉంచాలని సూచించారు. ప్రజలు, గృహిణులు బట్టలు ఆరేసే సమయంలో విద్యుత్ తీగలకు, విద్యుత్ స్థంభాలకు దూరంగా ఉండాలని, ప్రజలు పూర్తి అప్రమత్తతతో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా విద్యుత్ తీగలు, స్తంభాలు తెగిపడిన వెంటనే మీ ఏరియా కరెంటు ఆఫీసుకి కాని,మీ యొక్క లైన్ మెన్ కు సమాచారం అందించి ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలని తెలిపారు.అప్రమత్తంగా లేకపోతే విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదం ఉందని, విద్యుత్తు సమస్యలుంటే వెంటనే సంబంధిత సిబ్బంది దృష్టికి తీసుకురావాలని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి కోరారు.

అత్యవసరమైతేనే బయటికి రావాలి

- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్

టీ మీడియా జులై 20 గోదావరిఖని ప్రతినిధి:

వర్షా ప్రభావం ఎక్కువగా ఉండడంతో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ వెల్లడించారు. రోజు రోజుకు వర్షం క్రమేపి పెరుగుతుందని, గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్లు, పలు వీధుల్లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉందని పోలీస్ యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. స్థానిక ప్రజలు ఏదైనా వర్షా ప్రభావంతో ఇబ్బందుల్లో ఉంటే వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని,పోలీసులు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి సహాయక చర్యలకు పాటుపడతారని అన్నారు. ముఖ్యంగా ప్రజలు ప్రాణ రక్షణ దృష్టిలో పెట్టుకొని డ్యాములు, పర్యాటక ప్రాంతాలు మూసి వేయడం జరిగిందని, వాటి కోసం వెళ్లరాదని, గ్రామాల్లో వాగులు, కాలువలు, నదులు రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్లరాదని, లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంతో ఉండాలని, చెట్ల కింద, శిథిలావస్తు భవనాల కింద, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్ ముట్టుకోరాదని, వర్ష ప్రభావానికి చేపలు కొట్టుకొస్తాయని ఆసక్తిగా చేపల వేటకు ఈ పరిస్థితుల్లో వెళ్ళరాదని,ఎప్పటికప్పుడు పోలీసులకు సమాచారం అందజేయాలన్నారు. పోలీస్ యంత్రాంగం ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో చెరువులు, కుంటలు, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశామని, రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, ఆర్ అండ్ బి, వైద్యశాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ రోడ్ల పరిస్థితిపై ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైన చోట్ల బారికేడ్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

గోరింటాకు వేడుకల్లో మహిళలు

టీ మీడియా, జులై 20, గోదావరిఖని ప్రతినిధి:

ఆషాడ మాసం పురస్కరించుకొని మహిళలు గోరింటాకు వేడుకల్లో శనివారం ఉత్సహంగా పాల్గొన్నారు. గోదావరిఖని మార్కండేయ కాలనీ,గణేష్ నగర్ లోని శ్రీ లక్ష్మీ గణపతి మిత్ర మండలి సభ్యులు ఏర్పాటు చేసిన గోరింటాకు వేడుకలకు భాజపా రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. గోరింటాకు ప్రత్యేకత తెలంగాణ రాష్ట్ర సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రత్యేకత గోరింటాకు అని, నూతన వధూవరులకు ప్రత్యేకంగా ప్రథమ స్థానం కల్పించేది గోరింటాకు. ఆషాడం ప్రారంభంతోనే మహిళలు గోరింటాకు పెట్టుకోవడం ఆచారం. గోరింటాకుతో మన సంస్కృతి, ఆరోగ్యం మెరుగుపడుతుందని, మహిళలు నిత్యం ఏదో పనిలో నిమగ్నమై చర్మ సంబంధించిన వ్యాధులకు ఈ గోరింటాకుతో నయం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ గణపతి మిత్ర మండలి మహిళా సభ్యురాలు గుర్ర వీణ, సత్యవతి, శ్రీదేవి, రమాదేవి, వినోద, శ్రీలత, సౌజన్య, శశిరేఖ, పద్మజ,హారిక,కళ్యాణి,సునీత, ఉమా,శారద తదితరులు పాల్గొన్నారు.

గిరిజన కాలనీ లో మౌలిక వసతులు కల్పించాలి

- ఎంపీడీవో కార్యాలయం ముట్టడి-సిపిఐ

టీ మీడియా, జులై 20, మహానంది:

మహానంది మండలం అబ్బీపురం గ్రామం గిరిజన కాలనీలో దశాబ్దాల గడుస్తున్న మౌలిక వసతులు కల్పించడంలో అధికారుల నిర్లక్ష్యానికి నిరసిస్తూ, సిపిఐ పార్టీ,గిరిజన కుటుంబాలతో కలిసి ఎంపీడీవో కార్యాలయాన్ని శనివారం ముట్టడించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడుమాట్లాడుతూ.. అబ్బిపురం గ్రామంలోని గిరిజన కాలనీ ఏర్పాటయ్యి దశాబ్దాలు గడుస్తున్న, మౌలిక వసతులు, ఇంటి నిర్మానాలు కల్పించడంలో, అధికార పార్టీ నాయకులు, అధికారులు పూర్తి నిర్లక్ష్యం వహించడం వల్ల పాములు,తేలు,పురుగులు కాలనీ ప్రజలతో సహజీవనం చేస్తున్నాయని,గత ప్రభుత్వంలో అధికార పార్టీ, నాయకులు, కాలనీని సందర్శించినట్లు నటించి, మోసపూరిత మాటలు మాట్లాడి వెళ్లిపోయినారని, కాలనీలో గర్భిణీ స్త్రీలు ఉన్నారని,వర్షపు నీరుతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారనివిమర్శించారు. మండలంలో విస్తారంగా కురుస్తున్న వర్షాల వల్ల, వర్షపు నీరు పారుదలలేక, గిరిజన కాలనీ మొత్తం మునిగిపోవడం జరుగుతుందని, స్థానిక ఎంపీడీవో అధికారులు కాలని సందర్శించిన పాపాన పోలేదని, వెంటనే అధికారులు కాలనీ సందర్శించి, రోడ్ల నిర్మాణం, వీధి కాలువలలో వీధిలైట్లు ఏర్పాటు చేయకపోవడం, కాలనీ గిరిజనల ప్రజల పట్ల అధికారులు, అధికార పార్టీ నాయకులు నిర్లక్ష్యం వహించడం దుర్మార్గమని, ఇప్పటికైనా అధికారులు గిరిజన కాలనీ సందర్శించి కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని, లేనిపక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలోకలెక్టర్ కార్యాలయం వద్ద,పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్. బాబా పక్కర్దీన్,ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. నాగరాముడు,సిపిఐ మండల కార్యదర్శి ఆర్ సామేలు,వెంకటేశ్వర్లు, హుస్సేనీ,మహిళ నాయకురాలు లక్ష్మీదేవి,నరసమ్మ,నాగమ్మ, గిరిజన కుటుంబాలు, తదితరులు పాల్గొన్నారు.శనివారం సాయంత్రం ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,ఈవోఆర్డి శివ నాగజ్యోతి చెంచుకాలనీ సందర్శించి,త్వరలో మెటల్ రోడ్డు వేసి,సమస్యను పరిష్కరిస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.

సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే

టీ మీడియా, జులై 20, వనపర్తి బ్యూరో :

రోజుల తరబడి కురుస్తున్న వర్షం కారణంగా 5వ వార్డు ఇందిరా కాలనీ , బాలానగర్ దగ్గర నీరు నిల్వ ఉండి నీటి కుంట ఏర్పడడం జరిగింది. ఈ విధమైన నీటికుంట ఏర్పడడం వల్ల అక్కడ ఉన్న కాలనీ వాసులకు చాలా ఇబ్బందికరంగా ఉండటంతో వెంటనే ఎమ్మెల్యే మెగా రెడ్డిని కలవడం జరిగింది. ఎమ్మెల్యే వెంటనే ఆ కాలనీ వాసులకు సానుకూలంగా స్పందించి మున్సిపల్ చైర్మన్ కు , కమిషనర్ కు సమస్యను ఆదేశించగా వెంటనే అక్కడికి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ , వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ , కృష్ణ బాబు మాజీ కౌన్సిలర్, ఈరపోగు శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్, సానిటరీ ఇన్స్పెక్టర్ , మున్సిపల్ ఇంజనీర్ అక్కడికి చేరుకొని వెంటనే హిటాచి తో కాలువ బాగా తీసి నీటిని మళ్ళించడం జరిగింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు, చైర్మన్ కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

టీ మీడియా, జులై 20, వనపర్తి బ్యూరో :

ఖిల్లా ఘనపురం మండలం తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, తూడి మేగా రెడ్డి పాల్గొన్నారు. మండల ఎంపీడీవో,తహసీల్దార్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.మండల పరిధిలో గల గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు అన్ని కలిపి 39 మంది లబ్ధిదారుల రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి చేతుల మీదుగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేగారెడ్డి చేతుల మీదుగ పంపిణి చేశారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్, జిల్లా వికలాంగుల కమిటీ అధ్యక్షుడు గంజాయ్ రమేష్, జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షులు నరేందర్ గౌడ్, సింగల్ విండ్ డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, క్యామ వెంకటయ్య, వెంకట్రావు, ఎంపీటీసీ విజయలక్ష్మి, వనపర్తి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం దేవన్న యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణ యాదవ్, చిట్యాల లింగస్వామి, ప్రభాకర్ రెడ్డి, అజీమ్, గోవింద నాయక్, యాదగిరి, బాల్రాజ్ జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పూలమాలలు వేసి నివాళులు అర్పించిన శ్రీనివాస్ గౌడ్

టీ మీడియా, జులై 20, వనపర్తి బ్యూరో :

నాలుగవ తరగతి ఉద్యోగ సంఘం తాలూకా అధ్యక్షులుగా పనిచేసి రిటైర్ అయిన రంగినేని రాములు దశదిన కర్మ కార్యక్రమం శనివారం మహేబుబ్ పంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సురగౌని శ్రీనివాస్ గౌడ్ హాజరై రంగినేని రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

తర్వాత వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్ తో పాటు గణిత శాస్త్ర ఫోరం జిల్లా అధ్యక్షులు డి. శ్రీకాంత్ , పాత్రికేయులు గోపి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన చిన్నారెడ్డి

టీ మీడియా, జులై 20, వనపర్తి బ్యూరో :

ఖిల్లా గణపురం మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అక్కడ ఉండే డాక్టర్ దగ్గరికి వెళ్లి అక్కడ ఉండే పేషంట్లని పరామర్శించి హాస్పిటల్ కావాల్సిన నిధులు మంజూరు చేస్తానని హాస్పిటల్ కావాల్సిన సిబ్బంది కూడా తక్కువగా ఉంది కాబట్టి కావాల్సిన స్టాఫ్ ని అతి తొందరలో ఆరోగ్య శాఖ మంత్రిని కలిసి కావాల్సిన స్టాఫ్ ని కూడా తొందరలో రప్పిస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్, జిల్లా వికలాంగుల కమిటీ అధ్యక్షుడు గంజాయి రమేష్, జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షులు నరేందర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఐ సత్య రెడ్డి , జిల్లా సోషల్ మీడియా కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఎం దేవన్న యాదవ్, పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మున్నూరు జయకర్, మొజర్ల మన్యం, సురేష్, గోవిందు, అజీమ్, వంశీ, అజీమ్ తదితర కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు జిల్లా అనుబంధ సంఘాల నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మండల్ నోడల్ అధికారిగా షేఖ్ ఫరూఖ్ హుస్సేన్

- అభినందించిన అజ్జకొల్లు మాజీ హెడ్మాస్టర్ అతీఖ్ అహ్మద్

టీ మీడియా, జులై 20, వనపర్తి బ్యూరో :

జిల్లా పరిషత్ హై స్కూల్ అజ్జకొల్లు ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న శ్రీ షేఖ్ ఫరూక్ హుస్సేన్ ని, మదనాపూర్ మండల నోడల్ అధికారిగా డీ.ఈ.ఓ .వనపర్తి నియమించారు.ప్రస్తుత పరిస్థితుల్లో విద్యాశాఖ పరంగా మండల నోడల్ అధికారి పదవి ఎంతో బాధ్యతాయుతమైనది. మండలంలోని అన్ని రకాల పాఠశాలల సక్రమ నిర్వహణకై తగు రీతిలో పర్యవేక్షణ చేస్తూ, ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా సూచనలు - సలహాలు ఇస్తూ విద్యాభివృద్ధికి నిరంతర కృషి సల్పవలసిన బాధ్యత మండల నోడల్ అధికారిదే.ఈ సందర్భంగా అజ్జకొల్లు మాజీ ప్రధానోపాధ్యాయులు అతీఖ్ అహ్మద్ మండల నోడల్ అధికారిగా నియమించబడిన శ్రీ షేఖ్ ఫరూఖ్ హుస్సేన్ ని ఘనంగా సత్కరించి, అభినందించారు. నిబద్ధతతో పనిచేసి ,తన కార్య నిర్వహణ పటిమతో మదనాపురం మండలాన్ని విద్యాపరంగా అగ్రస్థానంలో నిలపాలని కోరారు. జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజు తనకు చెప్పిన బాధ్యతలను విజయవంతంగా , ఆదర్శప్రాయంగా నిర్వహించడానికి, శాయశక్తులా కృషి చేస్తానని, ఏం . ఎన్. ఓ. ఫరూఖ్ హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అజ్జకొల్లు పాఠశాల ప్రస్తుత ఉపాధ్యాయులు, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు, విద్యార్థులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

డిజిటల్ మీడియాలో అగ్రగ్రామిగా ఉన్న స్టాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో పనిచేయడానికి , జిల్లా, నియోజక వర్గ, మండల ఇంచార్జీలు , విలేకరులు కావలెను.
విలేకరులు కావలెను.
Regd. No. 100/20
T MEDIA
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత
కొత్తవారికి అవకాశం ఉంటుంది.
ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి
8500515365, 7382990365, 8919710365